





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 సంచిక : 361 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 31 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :361 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 31 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# నేడు వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు..

## దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

- నేడు వెలిగొండ ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాల విడుదల
- మూడు దశాబ్దాల కరువు ప్రాంత రైతుల కల సాకారం
- సాగు, తాగునీటితో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- నిర్వాసితులకు వేగంగా పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం





**పెన్ పవర్ డెస్క్:**మార్కాపురం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. కరువు నేల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు జాతికి అంకితం చేయనున్నారు. తన చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టును, తానే ప్రారంభించే అరుదైన అవకాశం చంద్రబాబుకు దక్కింది. లక్షలాది మంది రైతుల సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమంతో పశ్చిమ ప్రకాశం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి కృష్ణా జలాలను తరలించే ఈ బృహత్తర ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ఫీడర్ కెనాల్ గేట్లను ఎత్తి, 10.7 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల

- మిగతా 2లో



# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి..

## నేడు ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

- విశాఖలో కొలువుదీరనున్న ఏఐజీ ఆసుపత్రి
- సోమవారం శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 9,000 మందికి ఉపాధి
- వెయ్యి పడకలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య రంగం మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రి ఇప్పుడు విశాఖపట్నంలో తన శాఖను ఏర్పాటు చేయనుంది. ప్రజాప్రభుత్వ పాలనలో

- మిగతా 2లో




# విజయసాయిరెడ్డిని కేఏ పాల్ తో పోల్చిన బొత్స

- వైసీపీలో సజ్జల నెంబర్ 1, జగన్ నెంబర్ 2 అంటూ విజయసాయి వ్యాఖ్యలు
- ఈ కామెంట్లపై తీవ్రంగా స్పందించిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- విజయసాయి రెడ్డిని కేఏ పాల్‌తో పోల్చుతూ ఘాటు విమర్శ
- ఆయన వ్యాఖ్యలతో సమయం వృథా చేసుకోవద్దని పార్టీ శ్రేణులకు సూచన
- విజయసాయి వ్యాఖ్యలతో వైసీపీలో బయటపడిన అంతర్గత విభేదాలు

**పెన్ పవర్ డెస్క్:**మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి నెంబర్ 1 అని, జగన్ నెంబర్ 2 అని ఆయన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. విజయసాయి రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

"విజయసాయి రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని నేను స్పష్టంగా చెబుతున్నాను.

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### మందగించిన కొనుగోళ్లు

హైదరాబాద్ నగరంలో ఇళ్ల అమ్మకాలు తగ్గాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు ఇళ్ల అమ్మకాలు జరగడం లేదు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావంతో ఆర్థిక మాంద్యం ముంచుకొస్తుందని భావించి చాలా మంది ఇళ్ల కొనుగోలుకు ఆసక్తి చూపడం లేదు. మరొకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో అమెరికాలో ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయింది. సాఫ్ట్ వేర్ రంగం కూడా ఇబ్బంది పడుతుంది. ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో అనవసర ఆర్థిక భారాన్ని తలకెత్తుకోవడం అనవసరమని భావించి టెకీలు కూడా ఇళ్ల కొనుగోళ్లకు దూరంగా ఉంటున్నారు. మరొకవైపు ద్రవ్యోల్బణం కూడా ఇళ్ల అమ్మకాలు పడిపోవడానికి ప్రధాన కారణంగా ఉందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు.

**ప్లాట్లు అమ్ముడుపోకుండా...**

దీంతో హైదరాబాద్ లో లక్షల సంఖ్యలో ప్లాట్లు అమ్ముడు పోకుండా నిలిచిపోయాయి. ఆఫర్లు బిల్డర్లు భారీగా చేస్తున్న ప్రకటనలు కూడా కొనుగోళ్లను పెంచడం లేదు. ఇళ్ల అమ్మకాలు తగ్గడానికి ప్రధాన కారణాలు పెరిగిన ధరలు, మధ్యతరగతికి అందని బడ్జెట్ మరియు కొనుగోలుదారుల సెంటిమెంట్ మందగించడం వంటివి కారణాలుగా చెబుతున్నారు. మరొకవైపు భవనాల నిర్మాణ వ్యయం, ముడి పదార్థాల రేట్లు మరియు వడ్డీ రేట్లు పెరగడం కూడా అమ్మకాలు ఊపు తగ్గడానికి మరొక కారణమని అంటున్నారుసామాన్య, మధ్యతరగతి ప్రజలకు తగినట్లుగా తక్కువ ధరల్లో ఇళ్లు లభించకపోవడం కూడా మరో ప్రధాన కారణంగా చెబుతున్నారు. లగ్జరీ ప్రాజెక్టులపై బిల్డర్లు దృష్టి పెట్టడం, సాధారణ ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం వంటివి కొనుగోళ్లపై ప్రభావం చూపాయి.

**ఒడిదుడుకులకు లోనయి...**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కొంత ఒడిదుడుకులకు లోనవుతుంది. దీంతో పాటు ప్రభుత్వ నిబంధనలు, కఠినమైన ఆక్రమణల తొలగింపు చర్యలు మరియు సెక్షన్ 22-ఏ ఆంక్షలు ప్రధాన కారణాలుగా బిల్డర్లు చెబుతున్నారు. హైడ్రా ప్రభావం కూడా కొంత మేర పనిచేస్తుంది. నగరంలో చెరువులు, కుంటలు, ఎఫ్‌టీఎల్ , బఫర్ జోన్లలో ఉన్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల కొనుగోలుదారుల్లో కొంత ఆందోళన నెలకొని అమ్మకాలు మందగించాయి. రెవెన్యూ శాఖ నిషేధిత జాబితాలో పురాతన ప్లాట్లు, హెచ్ఎండీఏ మరియు హౌసింగ్ బోర్డు పరిధిలోని స్థలాలు చేరడంతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో బ్యాంకులు మంజూరు చేసిన రుణాలను రద్దు చేయడం, కొనుగోలుదారులు ముందుకు రాకపోవడం వంటివి కూడా జరుగుతున్నాయి. అయితే మళ్లీ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునే అవకాశాలున్నాయన్న అంచనాలు వినపడుతున్నాయి. మరో వైపు హైదరాబాద్ నగరంలో భూములు మాత్రం అధిక ధరలకు అమ్ముడుపోతున్నాయి. రాయదుర్గం లో ఎకరా 260 కోట్లు ధర పలకడం ఇందుకు ఉదాహరణ. అదే సమయంలో ఇళ్ల కొనుగోళ్లు మాత్రం ఆశించిన స్థాయిలోజరగడం లేదు.

# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.. నేడు ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

- మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ నగరంగా ఎదుగుతున్న విశాఖలో, ఈ ప్రపంచ స్థాయి వైద్య సంస్థ రాక ఆరోగ్య రంగానికి మరింత బలాన్ని చేకూర్చనుంది. నగరంలోని ఎండాడ ప్రాంతంలో నిర్మించనున్న ఈ ఆసుపత్రికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, రాష్ట్ర ప్రజలు ఇకపై అత్యున్నత వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది.

**భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలు**

విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ. 2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు.

**ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళిక**

విశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత.మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది.

**పరిశోధన, శిక్షణకు పెద్దపీట**

వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు.

వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# నేడు వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు..

- మొదటి పేజి తరువాయి

సాగర్ రిజర్వాయర్‌లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేయనున్నారు. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే వెలిగొండపై ప్రత్యేక దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, గడిచిన రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టు కోసం రూ. 2,400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. దీంతో కలగా మిగిలిపోతుందనుకున్న ప్రాజెక్టు ఇప్పుడు కళ్లముందు సాక్షాత్కరించింది.ఈ ప్రాజెక్టు పూర్తికావడంతో ప్రకాశం, మార్కాపురం జిల్లాల రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కృష్ణమ్మ రాకతో కరవు నేలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కేవలం మూడు విడతల్లోనే 6,206 కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని వేగంగా అందించింది. అదనంగా మరో రూ.169 కోట్లను కూడా ప్రకటించింది. 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున పరిహారం, 4,933 పశువులకు 30 రోజుల పాటు దాణా, 10 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేస్తున్నారు. నిర్వాసిత మహిళలను గౌరవించేలా చీర, పసుపు, కుంకుమ అందించాలన్న సీఎం ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని 'వెలిగొండ పండుగ'గా జరుపుకునేందుకు ప్రతి గ్రామం కళకళలాడుతోంది.

## విజయసాయిరెడ్డిని కేఏ పాల్ తో పోల్చిన బొత్స

- మొదటి పేజి తరువాయి

ఆయన మాటలను సీరియస్‌గా తీసుకోవాల్సిన పని లేదు. రాజకీయాల్లో ఇలాంటి వాళ్లు వస్తూ పోతూ ఉంటారు. ఇంతకుముందు మనకు కేఏ పాల్ ఒకరు ఉండేవారు, ఆయన ఏదేదో మాట్లాడుతుండేవారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రెండో వ్యక్తిగా తయారయ్యారు. ఆయన మాటలకు విలువ ఇచ్చి స్పందించడం అంటే మన సమయాన్ని మనం వృథా చేసుకోవడమే.చూడండి, శుభ్రంగా సాయంత్రం వేళ ప్రశాంతంగా కూర్చున్నాం. ఇలాంటి సమయంలో ఆ పనికిమాలిన మాటల గురించి ఎందుకు మాట్లాడాలి? దానివల్ల నా సమయం వృథా అవ్వడమే కాకుండా, అసలు విషయాలైన ప్రజా సమస్యల నుంచి మన దృష్టి మళ్లుతుంది. ప్రజల సమస్యలు ఎన్నో ఉన్నాయి, వాటిపై దృష్టి పెట్టాలి. అంతేకానీ, ఇలాంటి

వాటి కోసం కాదు.ఆయనకేదో అది పెద్ద విషయంలా అనిపిస్తే, దానికోసం ఒక ప్రెస్ మీట్ పెట్టుకోమనండి. బహిరంగంగా చెప్పుకోమనండి. అంతేగానీ, దానికోసం మేం సమయం కేటాయించం. అనవసరంగా ఇలాంటి విషయాల గురించి చర్చించి మన విలువైన సమయాన్ని పాడుచేసుకోవడం ఎందుకు? కాబట్టి, ఆ విషయం గురించి మళ్లీ మళ్లీ అడిగి మీ సమయం, నా సమయం వృథా చేయొద్దని కోరుతున్నాను" అని బొత్స పేర్కొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం.. హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు..




- **సంతృప్తికరంగా ముగిసిన వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్**
- **కొల్లం వాగు వద్ద గేట్లు ఎత్తి సొరంగంలోకి కృష్ణా జలాల విడుదల**
- **పాజెక్టును జాతికి అంకితం చేయనున్న సీఎం చంద్రబాబు**
- **ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల కరవు ప్రాంతాలకు తీరనున్న నీటి కష్టాలు**

ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది.

ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## అదే పెద్దపులి మళ్లీ వచ్చింది.. పోలవరం ప్రాజెక్టు వద్ద భయాందోళనలో ప్రజలు



ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు సమీపంలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాజెక్టు పరిధిలోని దేవరగొండి జంట టన్నెళ్ల వద్ద పులి తిరుగుతుండటంతో స్థానిక గ్రామ ప్రజలు, ప్రాజెక్టు సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారు. రెండు దూడలను చంపేయడంతో ఈ భయం మరింత పెరిగింది. అటవీ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి పులిని బంధించేందుకు చర్యలు చేపట్టారు.వివరాల్లోకి వెళితే, శనివారం రాత్రి పోలవరం ప్రాజెక్టు పాత దేవరగుండి టన్నెల్ వద్ద ఉన్న రెగ్యులేటర్ సమీపంలో స్థానికులు పులిని గమనించారు. అక్కడే ఉన్న రెండు దూడలపై అది దాడి చేసి చంపేసింది. ఈ ఘటనతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. ఆదివారం ఉదయం ముంపు గ్రామమైన దేవరగొండిలోని జంట టన్నెళ్ల వద్ద కూడా పులి కదలికలను అధికారులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు ప్రాజెక్టు ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులు, స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు రావద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గతంలో పట్టుబడి, మళ్లీ ప్రత్యక్షం**

ఈ ఏడాది జనవరిలో ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోకి ప్రవేశించిన ఈ పులి, అప్పట్లో బుట్టాయగూడెం, కొయ్యలగూడెం మండలాల్లోనూ సంచరించి కలకలం రేపింది. ఆ తర్వాత తూర్పుగోదావరి జిల్లా అడవుల్లోకి వెళ్లింది. రాయవరం సమీపంలో దీని సంచారం ఎక్కువ కావడంతో, పుణే నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఫిబ్రవరిలో దీనిని సురక్షితంగా పట్టుకుంది.అనంతరం పులిని విశాఖపట్నం జూకు తరలించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆధునిక కాలర్ ఐడీని అమర్చారు. పోలవరం ప్రాంతంలోని పాపికొండల అభయారణ్యంలో దానిని తిరిగి వదిలిపెట్టారు. అయితే, అది అభయారణ్యానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 14న గోదావరి నదిని దాటి కొట్టూరు ముంపు గ్రామంలోకి ప్రవేశించి, అప్పటి నుంచి ఏలూరు, పోలవరం, తూర్పుగోదావరి జిల్లాల మధ్య సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

## ఆంధ్రా అబ్బాయితో అమెరికాలో కుమార్తె పెళ్లి.. ఆన్‌లైన్‌లో అక్షింతలు చల్లారు!



కన్నకూతురి వివాహాన్ని కళ్లారా చూసి, అక్షింతలు వేసి ఆశీర్వదించాలని ప్రతి తల్లిదండ్రులూ కలలు కంటారు. కానీ, కొన్నిసార్లు దూరాలు అడ్డుగోడలుగా నిలుస్తాయి. సరిగ్గా ఇలాంటి ఓ సంఘటనే సూర్యాపేట జిల్లాలో చోటుచేసుకుంది. వీసా సమస్యల కారణంగా అమెరికాలో జరిగిన తమ ఏకైక కుమార్తె వివాహానికి హాజరు కాలేకపోయిన తల్లిదండ్రులు, వీడియో కాల్ ద్వారానే వేడుకను వీక్షించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివరాల్లోకి వెళితే, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన జయరాజు, జ్యోతి దంపతుల ఒక్కగానొక్క కుమార్తె హిమబిందు. ఆమె అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రోహిత్‌తో ఆమెకు పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరిద్దరూ అమెరికాలోనే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.కూతురి పెళ్లిని దగ్గరుండి జరిపించాలని భావించిన జయరాజు, జ్యోతి దంపతులు అమెరికా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, వీసా సంబంధిత సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం చివరి నిమిషంలో ఆగిపోయింది. దీంతో వారు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయినప్పటికీ, టెక్నాలజీ సాయంతో వారు తమ కుమార్తె వివాహ వేడుకలో పాలుపంచుకున్నారు.అమెరికాలో హిమబిందు, రోహిత్‌ల వివాహం జరుగుతుండగా, ఇక్కడ స్వగ్రామంలోని తమ నివాసం నుంచి తల్లిదండ్రులు వీడియో కాల్ ద్వారా వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. కళ్లారా కూతురి పెళ్లిని చూడలేకపోయామన్న బాధ ఉన్నప్పటికీ, ఆన్‌లైన్‌లోనే నూతన దంపతులను మనసారా ఆశీర్వదించారు. అంతేకాకుండా, బంధుమిత్రులు, గ్రామస్థుల కోసం తమ గ్రామంలో ఘనంగా విందు భోజనాలు ఏర్పాటు చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ ఘటన స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 30:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నమోదైన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజలు తప్పనిసరిగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు నమోదు చేసిన అనంతరం సంబంధిత అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కరించిన తర్వాత, ఆ పరిష్కారం పట్ల తమ అభిప్రాయాన్ని ఫిర్యాదుదారులు తెలియజేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ ద్వారా పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పోర్టల్‌ను తెరిచి అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని, పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా ఫీడ్‌బ్యాక్ అందించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాల ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వాస్తవంగా ఉపయోగపడిందా? అధికారులు స్పందించిన తీరు, పరిష్కారం నాణ్యత ఎలా ఉంది? తదితర అంశాలను అంచనా వేయవచ్చన్నారు. పెండింగ్‌లో ఉన్న లేదా అసంతృప్తికరంగా పరిష్కరించిన ఫిర్యాదులను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టేందుకు ఫీడ్‌బ్యాక్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పీజీఆర్ఎస్‌ను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. "మీ సమస్యకు పరిష్కారం లభించింది.. మీ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయండి" అనే ఉద్దేశంతో ప్రతి ఫిర్యాదుదారు తప్పనిసరిగా ఫీడ్‌బ్యాక్ అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శివాజీపాలెంలో ఘనంగా బీజేపీ వార్డు కార్యాలయం ప్రారంభం



**బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం – తూర్పు ఇంచార్జ్ కొమర రవిరాజ్**


**ప్రతి వార్డులో కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు**

**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 30:**
విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోని శివాజీపాలెం 22వ వార్డులో భారతీయ జనతా పార్టీ వార్డు కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. 22వ వార్డు ఇంచార్జ్ మైదాన శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కొమర రవిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి వార్డులో కార్యాలయాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా జనరల్ సెక్రటరీ మురళీమోహన్ రాజ్, జిల్లా సెక్రటరీ ఎల్.శ్రీరామ్, జిల్లా మీడియా కన్వీనర్ టి.కోటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గాలిలో "దీపం" లైట్ తో లైఫ్ రిస్క్



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఆగస్టు 30:** గత వారం రోజులుగా హనుమంతవాక నుండి సింహాచలం వెళ్లే ప్రధాన రహదారి పెద్దగదిలి జంక్షన్ సమీపంలో బి.ఆర్.టి.ఎస్ రోడ్డు విభాగిని మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న రెండు విద్యుత్ లైట్లలో ఒకటి ఊడిపోయి వైర్ల సహాయంతో వెలబడుతుంది గత వారం రోజులుగా ఇదే పరిస్థితి, నిత్యం రద్దీగా ఉండే డిఆర్టిఎస్ రోడ్డు అతివేగం, మరియు వేగ నియంత్రణ కోల్పోయి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి, విద్యుత్ దీపాలలో ఒకటి గాలిలో వేలబడి ఉండడంతో ఏ క్షణంలో గుడి ఎవరిని పడుతుందో అని ప్రజలు వాన దారులు భయాందోళన గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెలబడుతున్న విద్యుత్ దీపాన్ని తొలగించి మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# మద్యం మత్తులో కారు బీభత్సం.

## ధ్వంసమైన ఐదు ద్విచక్ర వాహనాలు, మరో కారు.

## జాతీయ రహదారిపై ఘటన. తృటిలో తప్పిన ప్రాణాపాయం.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 30.**మండలంలోని అంతర్ల సమీపంలోని జాతీయ రహదారి 516ఈ పై ఆదివారం ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవర్ కారు నడపడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఆపి ఉన్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదు ద్విచక్ర వాహనాలతో పాటు మరో కారు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడంతో పెనుముప్పు తప్పింది. ?స్థానికుల కథనం ప్రకారం.. తుని ప్రాంతానికి చెందిన కొందరు ఏపీ 31 ఏడబ్ల్యూ 2399 నంబరు గల కారులో దారకొండ దారాలమ్మ తల్లి దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో అంతర్ల స్మశానవాటిక సమీపంలోని 'టీ టైమ్' పాయింట్ వద్దకు చేరుకోగానే.. కారు నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయాడు. డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం మత్తులో ఉండటంతో కారు వేగంగా వెళ్లి పక్కనే నిలిపి ఉంచిన నాలుగు స్కూటీలు, ఒక బైకును బలంగా ఢీకొట్టింది. ఆ తర్వాత అక్కడే ఉన్న మరో కారును కూడా ఢీకొట్టడంతో ఆరు వాహనాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రమాద సమయంలో కారులోని ప్రయాణికులంతా మద్యం సేవించి ఉన్నారని స్థానికులు తెలిపారు. రద్దీగా ఉండే ప్రాంతంలో ఒక్కసారిగా కారు దూసుకురావడంతో అక్కడ కొద్దిసేపు భయాందోళనలు నెలకొన్నాయి. వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ.. ప్రాణనష్టం జరగకపోవడం, వాహనదారులు స్వల్ప గాయాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరును పరిశీలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, మద్యం మత్తు తదితర కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గుక్కోర కంపెనీలో ఉద్యోగ నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానం

* గుక్కోర కంపెనీ మండల మేనేజర్ జీ రాజారావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 30.**మండలంలోని 12 పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గుక్కోర రిటైల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముంచంగిపుట్టు మండల మేనేజర్ జీ రాజారావు తెలిపారు. మండలంలో పెదగూడ, దారేల, కర్రీముక్కిపుట్, జర్జుల, బాబూసాల, మాకవరం, దోడిపుట్టు, వనుగుమ్మా, రంగభయలు, పనసపుట్టు, బంగారుమెట్ట, కుమడ మొత్తం 12 పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ పోస్టుల నియామకం చేపడుతున్నట్లు రాజారావు పేర్కొన్నారు. అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, పూర్తి వివరాలకు 7670953315 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రత్యేకాధికారి ఏరీ..? పంచాయతీ పాలన గాలికే!

* ప్రజా సమస్యలు పట్టవా..? జీకే వీధి పంచాయతీపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యం!
* తక్షణమే ప్రత్యేకాధికారిని నియమించాలని వైసీపీ నేత అంజి డిమాండ్

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 30:** జీకే వీధి పంచాయతీకి ప్రత్యేకాధికారిని నియమించకపోవడంతో స్థానిక పాలన అస్తవ్యస్తంగా మారిందని వైసీపీ సీనియర్ నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి) ఆరోపించారు. పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రత్యేకాధికారిని నియమించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంగా ఉన్న జీకే వీధి పంచాయతీకి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ప్రజలు వస్తుంటారని, అయితే సంబంధిత అధికారి అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు, ఇతర అత్యవసర పంచాయతీ సేవల కోసం వచ్చే ప్రజలు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర కనీస సౌకర్యాల పర్యవేక్షణ సక్రమంగా జరగడం లేదని అంజి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో జీకే వీధి పంచాయతీ విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోందో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి జీకే వీధి పంచాయతీకి పూర్తిస్థాయి ప్రత్యేకాధికారిని నియమించి, స్థానిక పరిపాలనను గాడిలో పెట్టాలని అంజి కోరారు.



# సీఎం అరకు పర్యటన.. గిరిజనులకు నిరాశే!

**గిరిజన సమస్యలపై సీఎం ప్రకటన ఏది?**

**మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు**

**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు, ఆగస్టు 30 (పెన్ పవర్):**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు పర్యటనతో గిరిజనులకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు పసుపులేటి బాలరాజు విమర్శించారు. రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఏజెన్సీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా జరగలేదని ముఖ్యమంత్రి స్వయంగా అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆదివారం పాడేరులోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనతో గిరిజనులకు కొత్త హామీలు లభిస్తాయని, గిరిజన హక్కులు, చట్టాల పరిరక్షణపై స్పష్టమైన ప్రకటన చేస్తారని, జీవో నంబర్--3పై స్పష్టత ఇస్తారని గిరిజనులు ఆశించారని తెలిపారు. అయితే అలాంటి ప్రకటనలు ఏవీ వెలువడకపోవడంతో గిరిజన సమాజం నిరాశకు గురైందన్నారు.

**అధికారులను ప్రశ్నించడం కాదు.. సమస్యలు పరిష్కరించాలి**

ప్రభుత్వ అధినేతగా ఉన్న ముఖ్యమంత్రి ఏజెన్సీలో సమస్యలను పరిష్కరించకుండా అధికారులను ప్రశ్నించడం, ఇతరులపై నెపం మోపడం సరికాదని బాలరాజు అన్నారు. విశాఖపట్నం జిల్లా మారికవలసలోని గిరిజన గురుకుల పాఠశాల పునరుద్ధరణపై స్పష్టత ఇవ్వలేదని, జీఓ నంబర్--30పై ఎలాంటి ప్రకటన చేయలేదని ఆరోపించారు. ఏజెన్సీ హక్కులకు సంబంధించిన 1/70 చట్టంపై సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ అవుతామని కూడా ప్రకటించలేదన్నారు.గతంలోనే అమలు చేసిన నీట్, ఐఐటీ, జేఈఈ తదితర ప్రవేశ పరీక్షల శిక్షణ కార్యక్రమాలను ప్రస్తుతం కొత్తగా అమలు చేస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఏజెన్సీలో వీధి దీపాలు సక్రమంగా లేవని ముఖ్యమంత్రి పేర్కొన్న నేపథ్యంలో.. వాటి నిర్వహణలో వైఫల్యానికి బాధ్యత ఎవరిదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**నివేదికల్లో ఏది నిజం?**

కలెక్టర్ల మొదటి సమావేశంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, రెండో సమావేశంలో ఐవీఆర్ఎస్ కాల్స్ సక్రమంగా లేవని ముఖ్యమంత్రి చెప్పారని బాలరాజు గుర్తుచేశారు. అయితే జిల్లా అధికారులు చెబుతున్నది నిజమా? ముఖ్యమంత్రి చెబుతున్నది నిజమా? అనే సందేహం ప్రజల్లో నెలకొందన్నారు.కొన్ని శాఖలకు సంబంధించిన నివేదికలను మాత్రమే బహిర్గతం చేశారని, హౌసింగ్, ఉపాధి హామీ పథకం, ఏజెన్సీలో మైనింగ్‌కు సంబంధించిన నివేదికలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వీధి దీపాలు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు సక్రమంగా లేవని ముఖ్యమంత్రే చెబుతున్నారని.. మరి ఈ పరిస్థితికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు.

**ప్రజల మెప్పు కోసమేనా?**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకుండా ప్రజల మెప్పు పొందేందుకే సీఎం ప్రజా వేదికపై అధికారులను ప్రశ్నించినట్లు కనిపిస్తోందని బాలరాజు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖల మంత్రులకు గతంలోనే సమస్యలపై లేఖలు రాసినా స్పందన లేదని



తెలిపారు.అరకు, పాడేరు, చింతపల్లి, సీలేరు, గూడెంకొత్తవీధి వంటి ప్రధాన పంచాయతీలు, మండల కేంద్రాల్లోని పరిస్థితులను ఒక్కసారి పరిశీలిస్తే ఏజెన్సీలో అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు పర్యటనతో గిరిజనులకు ప్రత్యేకంగా ఎలాంటి ప్రయోజనం కలగలేదని బాలరాజు ఎద్దేవా చేశారు.

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణ చేయాలి



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 30** :2025 డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, దావనపల్లి మాజీ సర్పంచ్, పార్టీ జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్పోర్ట్స్ కోటాలో మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరిగిందని వారు ఆరోపించారు. అర్హత కలిగిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని, లేనిపక్షంలో 2025 డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణకు ప్రభుత్వం అనుమతించాలని కోరారు. అలాగే జీకే వీధి మండలానికి చెందిన 2025 డీఎస్సీలో నియమితులైన కొందరు ఉపాధ్యాయులను వైసీపీకి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమానికి బస్సుల్లో తరలించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరుణ్, ఆంజనేయులు, రాజారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 2న కొయ్యూరులో టిడిపి మండల బాడీ అత్యవసర సమావేశం...!

- మండల టిడిపి అధ్యక్షుడు "కాకూరి చంద్రరావు" పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు: 30** :వచ్చేనెల 2న మండల కేంద్రమైన కొయ్యూరులో తెలుగుదేశం పార్టీ మండల బాడీ అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కాకూరి చందద్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ... ఈ సమావేశంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ గడ్డి ఈశ్వరి, రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం వి.వి ప్రసాద్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్ట గుల్లి సుబ్బారావు, పాల్గొంటారని తెలిపారు ముందుగా. చీడిపాలెం లో ఇంటింటికి టిడిపి ప్రచార కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఈ మండల బాడీ అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగుతుందని చంద్రరావు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలో ఉన్న టిడిపి నాయకులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## యాదవుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం......

- గన్నవరం యాదవ సోదరులతో ఆంధ్ర రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుల ఆత్మీయ సమావేశం.....



**నాతవరం, పెన్ పవర్ (ఆగస్టు 30):** మండలంలో గల గన్నవరం గ్రామంలో ఆదివారం యాదవ సోదరులతో ఆంధ్ర రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్,గాజువాకకు చెందిన ఇసరపు పైడి రాజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర,జిల్లా స్థాయి యాదవ సంఘం నాయకులకు గన్నవరం యాదవ సోదరులు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా యాదవ సమాజ ఐక్యత,అభివృద్ధి, యువత భవిష్యత్తు, మహిళలకు అవకాశాలు, సమాజ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నాయకులు యాదవ సోదరులతో చర్చించారు. యాదవులంతా ఐకమత్యంతో ఉంటూ పరస్పరం అండగా నిలవాలని, యువత విద్య, ఉన్నత విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, వ్యాపార రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు.యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో ముందుకు రావాలని, మహిళలు మరియు యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని నాయకులు పేర్కొన్నారు. యాదవుల సమస్యలను సంఘటితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏపీ యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సమాజ అభివృద్ధికి తన పూర్తి సహకారం, అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. యాదవ సోదరులకు ఎలాంటి అవసరం వచ్చినా ముందుండి స్పందిస్తానని హామీ ఇచ్చారు. సమాజ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం గన్నవరం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీకృష్ణుడి ఆలయాన్ని యాదవ సంఘం నాయకులు సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను స్థానిక యాదవ సోదరులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేలా అందరూ సహకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గన్నవరం యాదవ సంఘం అధ్యక్షులు గొంప కృష్ణ కుమార్ యాదవ్,లోక సత్యనారాయణ,పట్నాల నూకరాజు, మువ్వల చినబాబు,కొల్లు రమణ, కొల్లు గంగరాజు,కురందాసు అశోక్, కురందాసు శ్రీను,గొంప రమణ,కొల్లి అచ్చిరాజు తదితర యాదవ సంఘం నాయకులు,యాదవ సోదరులు పాల్గొన్నారు.యాదవ సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## నాతవరం మండలంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్'......

- చమ్మచింత,కురువాడ గ్రామాల్లో భారీ కార్డన్ అండ్ సెర్చ్.....
- 300 ఇళ్లలో సోదాలు.. 35 బైకులు, ఆటో,25 మద్యం బాటిళ్లు స్వాధీనం....



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 30):** మాదకద్రవ్యాల నిర్మూలన, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా నాతవరం మండలంలో ఆదివారం భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చమ్మచింత, కురువాడ గ్రామాల్లో సుమారు 300 ఇళ్లను,600 మంది వ్యక్తులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు,ఈగల్ సెల్ ఐజీ అకే రవికృష్ణ, ఐపీఎస్,విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి,అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ ఆపరేషన్‌లో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ ఆధ్వర్యంలో ఒక సీఐ, 8 మంది ఎస్ఐలు, 56 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈగల్ టీమ్, స్పెషల్ పార్టీతో పాటు వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది కలిసి గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.సోదాల్లో సరైన పత్రాలు లేని 35 బైకులు, ఒక ఆటో, 180 ఎంఎల్ పరిమాణం గల 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంతో పాటు గతంలో నేర చరిత్ర ఉన్న వ్యక్తుల ఇళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.గతంలో గంజాయి కేసుల్లో ఉన్న నిందితులు, సస్పెక్ట్ షీట్ కలిగిన వ్యక్తులకు పోలీసులు అక్కడికక్కడే కౌన్సెలింగ్ నిర్వహించారు. గంజాయి రాపిడ్ టెస్ట్ కిట్ల ద్వారా 15 మందికి పరీక్షలు నిర్వహించగా ఒక వ్యక్తికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని పోలీసులు హెచ్చరించారు.ఈ సందర్భంగా నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు చిన్నాభిన్నమవుతుందని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం పోలీస్ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి 'ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ' చేయించారు.గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 లేదా 100/112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.సమాచారం అందించే వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మతో పాటు నర్సీపట్నం, గొలుగొండ,మాకవరపాలెం, నాతవరం, కె.డి.పేట,నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 30:** అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గూడెంకొత్తవీధి పంచాయతీ పరిధిలోని పి.కొత్తూరు గ్రామంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు అందుతున్న పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్, టీడీపీ



సీనియర్ నాయకులు వండలం బాలయ్య, గూడెంకొత్తవీధి మండల టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, బూత్ కన్వీనర్ మణుగూరు చిన్నబ్బాయి, టీ.ఎన్.ఎస్.ఎఫ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంలో 23 యూనిట్ల రక్తం సేకరణ




**రక్తదానం ప్రాణదానంతో సమానం: మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 30:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. పాడేరు జిల్లా కేంద్రంలోని కాఫీ హౌస్‌లో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ.. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. చైతన్య చారిటబుల్ ట్రస్ట్ 20 ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరత లేకుండా రక్త నిల్వలను పెంచే ఉద్దేశంతో శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం ప్రాంతం నుంచి 15 మంది యువకులు ప్రత్యేకంగా పాడేరుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో మొత్తం 23 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు, రక్తదాన బ్యాగ్‌లతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన గాజువాక పోలీసుల



**గాజువాక:పెన్ పవర్,ఆగస్టు 30** పోలీస్ స్టేషన్‌లో గాజువాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు మాట్లాడుతూ, రౌడీషీటర్లు గతాన్ని విడిచిపెట్టి సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక, నేర కార్యకలాపాలకు పాల్పడకుండా చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని సూచించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి మార్గంలో నడవాలన్నారు.

ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## గిరిజన గ్రామాల్లో పోలీసుల విస్తృత అవగాహన...!

**రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, అక్రమ మద్యం, మహిళలపై నేరాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 30 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు, చింతపల్లి డీఎస్పీ సూచనలతో కొయ్యూరు సీఐ బి.శ్రీనివాసరావు పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమై పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నడింపాలెం, తీగలమెట్ట, బట్టపనుకులు, కాట్రాగెడ్డ, బి.కొత్తూరు, పాడి, రత్నంపేట గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల ప్రజలు, గిరిజనులతో మాట్లాడుతూ... గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను, ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ప్రధానంగా రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, అక్రమ మద్యం నియంత్రణ, మహిళలపై నేరాల నివారణ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి ఎవరూ పాల్పడవద్దని, యువత గంజాయికి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలు, ముఖ్యంగా యువత భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. అదేవిధంగా అక్రమంగా తయారు చేసే మరియు విక్రయించే మద్యం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించి, ఎవరైనా అక్రమ మద్యం తయారు చేయడం, విక్రయించడం లేదా రవాణా చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాల్లో నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఈ సందర్భంగాసీఐ తెలిపారు.

మహిళలపై నేరాల నివారణకు సంబంధించి మహిళలు, బాలికలు ఎటువంటి వేధింపులు ఉన్న పోలీసు వారికి తెలియపరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎంఈఓ2 పదవి విరమణ ఆత్మీయ సభ

* నేడే పదవి విరమణ చేయనున్న మండల విద్యాశాఖ అధికారి 2 బిహెచ్ వివిఎస్ ఎవిఎస్ త్రినధరావు.
* ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 30.** మండల విద్యాశాఖ అధికారి 2 పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల స్థానిక కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేయనున్న మండల విద్యాశాఖాధికారి -2 భూమి రెడ్డి వెంకట సత్య అప్పల సూర్య త్రినాథ్ రావును ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం త్రినాధరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జోలాపుట్టులో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ, మండల విద్యాశాఖాధికారి-2 గా కొనసాగుతున్నారు. నేటితో తన పదవికి విరమణ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి చెల్లాయ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో త్రినాధరావు చూపించిన ప్రతిభను, సేవలను, ఆయన సమర్థతను కొనియాడారు. కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందరని, 39 సంవత్సరాల సుదీర్ఘ కాలం విధి నిర్వహణలో ఉపాధ్యాయ లోకానికే వన్నెతెచ్చారని అన్నారు. కాగా 2024 - 25 విద్యా సంవత్సరంలో బయాలజీ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా 2025 - 26 విద్యా సంవత్సరానికి పదవ తరగతి ఫలితాల్లో అల్లూరి జిల్లాలోనే తమ పాఠశాల విద్యార్థిని మొదటి స్థానంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దానిలో త్రినాధరావు పాత్ర ఎంతో కీలకమైనది. మండల విద్యాశాఖాధికారి-2 గా మండలంలో ఉన్న అన్ని పాఠశాలలో సందర్శిస్తూ, మధ్యాహ్నం భోజనం అమలు, మండలంలో అన్ని పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ విజయవంతంగా పంపిణీ చేసి, మండల విద్యా శాఖను అభివృధి పథంలో త్రినాధరావు నడిపించారు. 1987లో ఎస్జీటీగా తన ప్రస్థానం మొదలుపెట్టిన త్రినాధరావు అంచేలంచెలుగా ఎదిగిన వైనం అమోఘమైనది. పదవి విరమణ చేస్తున్న త్రినాధరావుకు విద్యాలోకం ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బజ్జంగి బాబురావు, రెయ్యల రామకృష్ణ ముఖి రామకృష్ణ, కొండపడాల్, మాల్లయ్య, పౌల్, అనిల్ కుమార్, కుటుంబ సభ్యులు మరియు మండలం ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చౌడుపల్లిలో జ్ఞాన నిలయం.



గ్రామస్తుల స్వచ్ఛంద సహకారంతో సాకారమైన నూతన గ్రంథాలయం.

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 30.** మండలం లోని చౌడుపల్లి గ్రామంలో దాతల ఉదారత, గ్రామస్తుల స్వచ్ఛంద సహకారంతో రూపుదిద్దుకున్న నూతన గ్రామ గ్రంథాలయం ఆదివారం పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఒకరి ఆలోచనగా మొదలై, ఊరంతటి సమిష్టి సంకల్పంతో ఆధునిక హంగులు, డిజిటల్ వనరులతో ఈ జ్ఞాన కేంద్రం నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చీఫ్ జనరల్ మేనేజర్ లొంజా మహేంద్రనాథ్, మున్సిపల్ కమిషనర్ కోరాబు [illegible] కోరాబు సత్యనారాయణ, లొంజా బాలగంగాధర తిలక్ తదితరులు, స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువతతో కలిసి లాంఛనంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. 2018లో కీ.శే. ఉగ్రంగి వెంకటరమణ జ్ఞాపకార్థం వారి కుమారులు రత్న ప్రసాద్, రవి ప్రసాద్ కుటుంబ సమేతంగా 25 కుర్చీలు, రూ.10 వేల విలువైన పుస్తకాలను అందించి ఈ బృహత్తర కార్యానికి తొలి బీజం వేశారు. ఇటీవల వాట్సాప్ గ్రూప్ వేదికగా రవి ప్రసాద్ ఇచ్చిన పిలుపుతో గ్రామం ఏకమై ఈ ప్రాజెక్టును సాకారం చేసింది. గ్రంథాలయానికి పుస్తకాలు, ఫర్నిచర్, డిజిటల్ వసతుల రూపంలో దాతలు విశేషంగా స్పందించారు. కోరాబు సత్యనారాయణ 1,000 పుస్తకాలను బహూకరించగా, ట్రైబల్ శక్తి ఫౌండేషన్ వారు ఒక కంప్యూటర్ (డెస్క్‌టాప్, స్కానర్, ప్రింటర్), లొంజా అశోక్ కుమార్ ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. బోండ్ల ప్రేమ్‌చంద్ విద్యార్థులకు ఆన్‌లైన్ టెస్ట్ సిరీస్ ఉచితంగా ప్రకటించగా, కూడ విసాక్ పోటీ పరీక్షల పుస్తకాలు పంపిణీ చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కీ.శే. గసాడి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు (రత్న ప్రభాకర్ తదితరులు) రూ.27,500లతో లాంగ్ టేబుల్, గ్లోబ్, వైట్ బోర్డు సమకూర్చారు. కీ.శే. ఉగ్రంగి సోమలింగం కుటుంబ సభ్యులు మహనీయుల చిత్రపటాలతో పాటు రూ.28,000 నగదును విరాళంగా అందించారు. కీ.శే. కోరాబు భీమశంకరరావు కుమారుడు చక్రవర్తి ఇన్వర్టర్, రూ.10 వేల నగదును, కీ.శే. కంట బాలన్న మనవడు బాలకృష్ణ కుటుంబం 4 ఫ్యాన్లను బహూకరించారు. కోరాబు రాహుల్ దంపతులు బీరువా, కీ.శే. రీమల సోములు కుటుంబ సభ్యుడు మోహనరావు రూ.7,500 విలువైన ఐరన్ ర్యాక్, కీ.శే. కోరాబు విద్యాసాగర్ కుమారుడు మౌర్య సాగర్ రూ.12,000తో టేబుల్, కంట రమణమ్మ గోడ గడియారాన్ని సమకూర్చారు. అంతేకాకుండా ఆర్థిక చేయూత, క్రీడా పరికరాల రూపంలో గ్రంథాలయ అభివృద్ధికి సల్లంగి నూకరాజు దంపతులు, కీ.శే. కోరాబు భీమశంకరరావు కుమార్తెలు-అల్లుళ్లు (అనిత-రామకృష్ణ, జయమాదురి-చిన్నారావు), కోరాబు తిరుమల వాసు దంపతులు తలా రూ.10 వేల విరాళం అందించారు. కీ.శే. ఉగ్రంగి రాజారావు కుమారుడు వెంకటరమణ, కీ.శే. బెదర చిన్నబ్బి కుమార్తె కొండమ్మ తలా రూ.5,000 ఆర్థిక సాయం చేశారు. యువత క్రీడా స్ఫూర్తి కోసం కీ.శే. కోరాబు చల్లారావు మనవడు రాహుల్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయగా, గుమ్మడి పద్మావతి క్యారమ్స్, చెస్ బోర్డులను అందించారు. భవనంలో కూడ అనిల్ విద్యుత్ పనులను ఉచితంగా నిర్వహించారు. "ఒక గ్రామంలో గ్రంథాలయం ఏర్పడితే... ఒక తరం ఆలోచనా విధానం మారుతుంది" అన్న నినాదంతో ప్రారంభమైన ఈ విజ్ఞాన వేదిక భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలవనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విచ్చేసిన ముఖ్య అతిథులకు, దాతలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనకాపల్లి జిల్లా సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక.....

**మాకవరపాలెం్గా హైస్కూల్‌లో జిల్లా స్థాయి సెలక్షన్స్.....**

**155 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొనగా.. నాతవరం మండలం నుంచి 15 మంది హాజరు...**

**క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి...**

**టిడిపి యువ నాయకులు ఎన్నారై శెట్టి సతీష్...**



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 30):** అనకాపల్లి జిల్లా సాఫ్ట్‌బాల్ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో, ప్రతిపాదిత చైర్మన్, చీ=× శెట్టి సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం మాకవరపాలెం్గా హైస్కూల్‌లో సబ్-జూనియర్ జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌కు అనకాపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 155 మంది బాలబాలికలు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో అనకాపల్లి జిల్లా సబ్-జూనియర్ బాలబాలికల సాఫ్ట్‌బాల్ జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు సెప్టెంబర్ 10,11,12 తేదీలలో విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అనకాపల్లి జిల్లా తరపున పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా చీ=× శెట్టి సతీష్ మాట్లాడుతూ తాను కూడా చిన్నతనంలో సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడిగా ఉన్నానని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, తద్వారా చదువుల్లో కూడా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి తన ఆశీస్సులు అందజేశారు. జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో నాతవరం మండలం నుంచి సుమారు 15 మంది బాలబాలికలు పాల్గొనడం విశేషం. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ నుంచి ఆషూర్ఖానాలకు ఆర్థిక సాయం

**గాజువాక:పెన్ పవర్. ఆగస్టు30**
కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ కి,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యులకు మరియు వక్ఫ్ బోర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర షియా ముస్లింలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు , రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యుడు హాజీ ముకరం హుస్సేన్ కి రాష్ట్ర షియా ముస్లింలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు విశాఖపట్నం జిల్లా గాజువాక టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ద్వారా ఆషుర్ఖానాలకు ఆర్థిక సాయం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు , రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యుడు హాజీ ముకరం హుస్సేన్ చేతుల మీదుగా విశాఖపట్నం లో ఆషూర్ఖానాలకు రూ. 5,000 చొప్పున అందజేశారు .ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గాజువాకలో షియా ముస్లింలకు మసీదు కోసం స్థలం కేటాయిస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు . హాజీ ముకరం హుస్సేన్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 190 ఆషుర్ఖానాలకు ఇచ్చినట్లు, ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 251 ఆషుర్ఖానాలకు ఇస్తున్నట్లు తెలిపారు.మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆషుర్ఖానాల మెయింటినెన్స్ నిమిత్తం ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సాయం ముందు ఎప్పుడూ ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం మైనార్టీలను ఆదుకుంటుందన్నారు
మునుపుయెన్నడు లేని విధంగా వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్, తాలిమ్-ఎ-హునర్ ద్వారా పేద ముస్లిం మైనారిటీ పిల్లల విద్యకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికి,విద్యా శాఖా మంత్రివర్యులు నారా లోకేష్ కి, మైనారిటీ వెల్ఫేర్ మంత్రివర్యులు ఫారుక్ కి,మైనారిటీ ముఖ్య సలహాదారు షరీఫ్ కి రాష్ట్ర బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కి చెందుతున్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన అన్ని ఆషుర్ఖానాలకు ఆర్థిక సహాయం అందేలా చూస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ అహ్మద్, టిడిపి నాయకులు ఆఫీస్ రెహమాన్ గాజువాక 66 వార్డ్ వైస్ ప్రెసిడెంట్ గాజువాక మైనార్టీ ఇంచార్జ్ , ఆషుర్ఖానాల నిర్వాహకులు షంషాద్ అలీ, అబెద్,అఖ్తర్, అలీ,బాబ్జీ, హాషిం,గులాం హైదర్ గాజువాక షియా కమిటీ అబ్బాస్ హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# సుజనకోట కాలనీలో నీటి కష్టాలకు మోక్షం

* మండల పరిషత్ 2.50లక్షల నిధులతో బోరు మంజూరు.
* మండల అభివృద్ధి అధికారి ధర్మరావుకు కోలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 30.**
మండల పరిధిలో గల సుజనకోట పంచాయతీ సుజనకోట కాలనీ వీధిలో మంచినీటి కష్టాలకు మోక్షం దొరికాయి. మంచినీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. కాలనీలో సుమారుగా 10గడపలకు, 50 మంది జనాభ కలిగి త్రాగు నీటికోసం ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధర్మారావు స్పందించి మండల పరిషత్ నిధులు 2.5 లక్షలతో కాలనీలో బోరు మంజూరు చేసి ఆదివారం బోరు త్రవించినట్లు వి జగన్, టి లక్ష్మీపతి, రాజు, నాగ, రాజేంద్ర తెలిపారు. కాలనీవాసులు ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారి రాజేష్ కు గణపతికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, అజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళపై హత్య యత్నం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 30:** నగరంలో శివారు ప్రాంతంగా ఉన్న క్వారీ గోతుల ఏరియా గంజాయి, పేకాట, మద్యం బాబుల కార్యకలాపాలకు, ఆసాంఘిక శక్తులకు అడ్డా గా మారాయిని కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 25 వ తేదీన బొమ్మూరు చెందిన గడ్డం ధనలక్ష్మి అనే మహిళను గాడాలకు చెందిన అయ్యప్ప మట్టాడి అయ్యప్ప , ప్రసాదుఅనే ఇద్దరు అన్నదమ్ములు పుట్టినరోజు పేరుతో పిలిచి గాడాల గ్రామంలో నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్లి సుత్తితో తలపై తీవ్రంగా గాయపరిచి చనిపోయింద ని మృతి చెందిందని భావించి క్వారీ గోతుల్లో పడేసి వెళ్లిపోయారని తెలిపారు. 26వ తేదీ ఉదయం కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందికి మహిళా ములిగలు వినిపించడంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం అన్నారు. మహిళపై హత్యాయత్నం చేసిన ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేయడానికి రాజానగరం, కోరుకొండ, 3 టౌన్ పోలీసులు ముందుకు రాలేదని, అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న మహిళా కానిస్టేబుల్ వద్ద ఫిర్యాదు చేయడానికి వెళితే చిరాకు పడిందని తెలిపారు. బాధితురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, పిల్లల్ని చంపేస్తామని అన్నదమ్ములు బెదిరించారని, లైంగిక వాంఛ తీర్చుకొని ఆమె చంపడానికి కుట్ర పన్నారని అన్నారు. క్వారీ గోతులు అసాంఘిక శక్తులకు నిలయంగా మారాయని, వీటిని పూడ్చలని హైకోర్టు ను ఆశ్రయించినప్పటికీ మైన్స్ ,రెవెన్యూ ,కార్పొరేషన్ వంటి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం దశాబ్దాలుగా కొనసాగుతుందని విమర్శించారు. నేరాలు-ఘోరాలు ఎక్కడో చేసి మృతదేహాలను క్వారీ గోతుల్లో పడేస్తున్నారని ఇప్పటివరకు గుర్తు తెలియని మృతదేహాలను బయటకు తీశానని ఆయన తెలిపారు. క్వారీ గోతుల వద్ద ఆసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ గస్తీ నీ పెంచాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేర ప్రదేశంతో సంబంధం లేకుండా ఫిర్యాదులను జీరో ఎఫ్ఫైర్ లు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భాదితరాలు తండ్రి కిర్లంపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పై హత్యాయత్నం చేసిన నిందితులు అరెస్ట్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 30:**పుట్టినరోజు వేడుకల నెపంతో నమ్మించి తీసుకెళ్లి, మహిళపై హత్యాయత్నా నికి పాల్పడిన ఇద్దరు నిందితులను కొరుకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.
పోలీసులు తెలిపిన నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్. జీవన వివరాల ఇలా ఉన్నాయి రాజమహేంద్రవరం కప్పల వారి వీధికి చెందిన గెడ్డం ధనలక్ష్మి అలియాస్ శాంతి (28) అనే మహిళ, గాడాల గ్రామానికి చెందిన మట్టాడి దేవి ప్రసాద్‌తో గత నాలుగేళ్లుగా సహజీవనం చేస్తోంది. అయితే వీరి సంబంధాన్ని దేవి ప్రసాద్ అన్నయ్య మట్టాడి అయ్యప్ప తీవ్రంగా వ్యతిరేకిస్తూ గొడవపడు తున్నాడు. ఈ క్రమంలో కుటుంబ పరువు తీస్తోందన్న నెపంతో ఆమెను మట్టుబెట్టేందుకు సోదరులిద్దరూ పథకం వేశారు.ఈ నెల 25 రాత్రి అయ్యప్ప పుట్టినరోజు ఉందంటూ శాంతిని నమ్మించి గాడాల గ్రామంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం సేవించిన అనంతరం, పథకం ప్రకారం దేవి ప్రసాద్ ఆమె చేతులను వెనక్కి పట్టుకోగా, అయ్యప్ప సుత్తితో శాంతి తల, చెవిపై పలుమార్లు తీవ్రంగా కొట్టాడు. అనంతరం ఆమెను స్కూటీపై సింహాచలనగర్ సమీపంలోని క్వారీ వద్దకు తీసుకెళ్లి, మెడకు తీగ చుట్టి చనిపోయిందని భావించి క్వారీలో పడేసి పరార య్యారు.స్పృహలోకి వచ్చిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొరుకొండ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 198/2026 109(1), 137, 238 ఆర్ డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదైంది. నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్. జీవన సూచనలతో, కొరుకొండ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఆదివారం 6:00 గంటలకు గాడాల గ్రామంలో నిందితులు ఏ 1 – మట్టాడి దేవి ప్రసాద్ (25), ఏ 2 – మట్టాడి అయ్యప్ప (27)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నేరానికి ఉపయోగించిన స్కూటీ, సుత్తి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన పోలీస్ బృందాలను డీఎస్పీ అభినందించారు.

## గిరిజన మహిళా రైతులకు వెదురు మొక్కల పంపిణీ

- నేడు రంపచోడవరం ఎంఎంఎస్ కార్యాలయంలో కార్యక్రమానికి శ్రీకారం
- 10 వేల మంది మహిళా రైతులకు 6 లక్షల మొక్కలు పంపిణీ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30:** గిరిజన మహిళా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా జిల్లాలో వెదురు సాగును ప్రోత్సహించేందుకు డీఆర్డీఏ--సెర్ప్ ఆధ్వర్యంలో వెదురు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఆర్డీఏ పీడీ డి. రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వెదురు ఉపరంగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సుమారు 10 వేల మంది మహిళా రైతులకు 6 లక్షల వెదురు మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న భూముల్లో వెదురు సాగు చేపట్టడం ద్వారా మహిళా రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఒక్కో మహిళా రైతు సుమారు 37 సెంట్ల భూమిలో 60 వెదురు మొక్కలు నాటుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతల ఏర్పాటు, కంచె, మొక్కల సంరక్షణ తదితర పనులకు రెండేళ్ల పాటు అవసరమైన సహకారం అందించనున్నట్లు వెల్లడించారు.

### ప్రముఖుల సమక్షంలో ప్రారంభం

వెదురు మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆగస్టు 31న సోమవారం ఉదయం 9.30 గంటలకు రంపచోడవరం ఎంఎంఎస్ కార్యాలయంలో శ్రీకారం చుట్టనున్నట్లు డీఆర్డీఏ పీడీ రత్నాకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎస్టీ కమిషన్ చైర్‌పర్సన్ సొళ్ళ బొజ్జి రెడ్డి, ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.మొదటి విడత పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయా మండల కేంద్రాల్లో వెలుగు డీపీఎంలు, ఏపీఎంల ద్వారా మహిళా రైతులకు వెదురు మొక్కలను అందజేస్తామని రత్నాకర్ తెలిపారు. గిరిజన మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెదురు సాగు ద్వారా అదనపు ఆదాయం పొందాలని ఆయన సూచించారు.

# స్థిరంగా దోసకాయలపల్లి గురుకుల వసతిగృహ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి డా. కోమలి**

**రాజమహేంద్రవరం,పెన్ పవర్, ఆగస్టు 30:**దోసకాయలపల్లిలోని గురుకుల వసతిగృహంలో అస్వస్థతకు గురై ప్రస్తుతం కోలుకుంటున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కోమలి తెలిపారు.చికిత్స పొందుతున్న విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి ని క్షేత్ర స్థాయిలో పర్యటించారు. అనంతరం డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్ అధికారులు, ఏరియా ఆసుపత్రి, అనపర్తి నుంచి వచ్చిన పీడియాట్రి షియన్లు ఆదివారం వసతిగృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా డి ఎమ్ హెచ్ వో కోమలి వివరాలు తెలియ చేస్తూ, ఐసోలేషన్‌లో ఉంచిన సుమారు 40 మంది విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించా మన్నారు. కొత్తగా అస్వస్థత కేసులు నమోదు కాలేదని తెలిపారు. నగరంలో చికిత్స పొందుతున్న విద్యార్థికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసి ద్రవపదార్థాలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.
అధికారుల బృందం వసతిగృహంలోని వంటగది, వంట పాత్రలు, ఆహారం తయారు చేసే విధానం, తాగునీటి వసతి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించింది. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ చేయడం, వంట పాత్రలను శుభ్రంగా ఉంచడం, శుద్ధి చేసిన తాగునీటిని మాత్రమే వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కచ్చితంగా పాటించడం వంటి జాగ్రత్తలపై వసతిగృహ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.
అనంతరం వైద్యాధికారుల బృందం దోసకాయలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడంతోపాటు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి, వైటల్స్ పర్యవేక్షణ తదితర వివరాలను పీహెచ్‌సీ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డీఎంహెచ్ఓ డా. కోమలి తెలిపారు.తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, విద్యార్థులందరూ వైద్యుల పర్యవేక్షణలో క్షేమంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.



## సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం

**170 మందికి వైద్య సేవలు.. 72 మందికి రక్తపరీక్షలు**





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 30:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం మండలం సిరిగిందలపాడులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 170 మంది గిరిజన రోగులకు వైద్య సేవలు అందించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.వైద్య శిబిరంలో డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ వెలమ స్నేహా మాధురి రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు, మందులు అందించారు. శిబిరానికి హాజరైన వారిలో 72 మందికి రక్తపరీక్షలు, 13 మందికి థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఒకరికి ఈసీజీ పరీక్ష చేయగా, 17 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ వెల్లడించారు.గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వారి గ్రామాల వద్దే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో సంచార వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన సహాయకులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ వైద్యసేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ సిబ్బంది, వాలంటీర్ గిరిరాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణారావు విగ్రహాలావిష్కరణ





**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 30:** తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, దివంగత పెండ్యాల వెంకట కృష్ణారావు(కృష్ణబాబు) విగ్రహాలావిష్కరణ మహోత్సవం దొమ్మేరు బస్టాండ్ సెంటర్‌లో, కొవ్వూరు గామన్ బ్రిడ్జిల అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యనపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరై పెండ్యాల కృష్ణబాబు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సీనియర్ రాజకీయ నాయకులు కేవీపీ రామచంద్రరావు, మహమ్మద్ అహ్మద్ షరీఫ్, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నాయకులందరూ కృష్ణబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... నిస్వార్థ రాజకీయ నాయకునిగా సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించిన పెండ్యాల కృష్ణబాబు కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమించారని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సభలో పాల్గొన్న ఇతర ప్రముఖులు సైతం ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు.

# జాహ్నవి మృతికి కారణం ఎవరు...



**రోడ్డుపై బైఠాయించిన తల్లిదండ్రులు,బంధువులు**

**గురుకులంలో వైద్య నిర్లక్ష్యం**

**తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదు**

**వైద్యం ఆలస్యంపై కుటుంబం ఆరోపణ**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 30.** కూనవరం మండలం కోతులుగుట్టలోని ఏపీ టీడబ్ల్యూఆర్ గురుకుల కళాశాలలో 7వ తరగతి చదువుతున్న తెల్లం జాహ్నవి వైద్యం ఆలస్యం కావడంతో దుర్మరణం చెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శనివారం రాత్రి 9:30 గంటలకు జాహ్నవికి తలనొప్పి,వాంతులు రావడంతో హాస్టల్ టీచర్ కోతులుగుట్ట సిహెచ్సి కి తీసుకెళ్లారు.ఏఎన్ఎంలు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం తిరిగి హాస్టల్ కు తీసుకొచ్చారు. తెల్లవారేసరికి పరిస్థితి విషమించడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.డాక్టర్ భద్రాచలం రిఫర్ చేయగా,భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ నుండి ఖమ్మంకు రిఫర్ చేశారు.ఖమ్మం సమీపంలోకి వెళ్లేసరికి జాహ్నవి మరణించింది. జాహ్నవి తండ్రి తెల్లం రమేష్,తల్లి కుమారి మాట్లాడుతూ మా కూతురు అస్వస్థకు గురైనప్పుడు మాకు




సమాచారం ఇవ్వలేదని గురుకుల అధికారులు,వైద్యుల నిర్లక్ష్యమే మా కూతురు మరణానికి కారణమని ఆరోపించారు.జాహ్నవి మృతదేహంతో పల్లూరు గ్రామంలో తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో వాహనాలు నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వల్ నిరసన తెలుపుతున్న తల్లిదండ్రులు, బంధువులతో రోడ్డుపై కూర్చొని కుటుంబాన్ని ఓదార్చారు. తల్లిదండ్రులతో పిఓ



మాట్లాడుతూ ముగ్గురితో నిజ నిర్ధారణ కమిటీ వేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.తక్షణ సాయం రూ.30 వేలు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,5లక్షల పరిహారం పీవో హామీ ఇచ్చిన తర్వాత కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు.తల్లిదండ్రుల ఆవేదన,బాధను చూసి గ్రామస్తులు తల్లడిల్లిపోయారు.




# ఎన్టీఆర్ బీచ్‌లో డ్రోన్ కెమెరాలతో పోలీసుల ప్రత్యేక నిఘా






**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 30:** ఆదివారం సెలవు కావడంతో కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌కు భారీగా ప్రజలు తరలిరావడంతో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,ఆదేశాల మేరకు తిమ్మాపురం, మెరైన్ పోలీసులు బీచ్ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రోన్ కెమెరాలతో బీచ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. జనసమ్మర్దం, అనుమానాస్పద కదలికలను డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ భద్రతా సూచనలు పాటించాలని ఎస్పీ జి.బిందు మాధవ్ సూచించారు.




## వాడపల్లి వెంకన్న.. దేశవ్యాప్తంగా హిందువుల ఇష్టదైవం

**కలియుగ దైవంగా భక్తుల ఆరాధన.. అన్నదాన భవనం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ**





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 30:**వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి కేవలం పాలసీమకు, పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే పరిమితమైన దైవం కాదని, దేశవ్యాప్తంగా హిందువులందరూ ఇష్టపడే కలియుగ దైవమని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వకుళ మాత అన్నదాన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన భవనాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామిపై భక్తులకు ఉన్న విశ్వాసం ఎంతో గొప్పదని అన్నారు. తరతరాలుగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని, వాడపల్లి క్షేత్రానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుండటం వాడపల్లి క్షేత్రానికి ఉన్న విశిష్టతకు నిదర్శనమన్నారు.
వాడపల్లి వెంకన్నను ఒక ప్రాంతానికి చెందిన దేవుడిగా చూడకూడదని, దేశవ్యాప్తంగా హిందువుల ఆరాధ్య దైవంగా భక్తుల మనసుల్లో కొలువై ఉన్నారని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. కలియుగంలో భక్తులకు కొంగుబంగారంగా నిలిచే శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు.
అన్నదానం మహోన్నత సేవ
భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని కేంద్రమంత్రి అన్నారు. ఒకలమాత అన్నదాన భవనం నిర్మాణంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని చెప్పారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని, భక్తి భావంతో చేపట్టే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు చేపట్టే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఎమ్మెల్యేలు ఆరేపల్లి రాధాకృష్ణ, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , ఆలయ ఉపక్రమిస్తారు నల్ల సూర్య చక్రధర్ రావు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్వామివారి సన్నిధిలో అన్నదాన భవనం ప్రారంభం కావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దాపురంలో కార్డన్ సెర్చ్.. 7 వాహనాలు సీజ్



**పెద్దాపురం, పెన్ పవర్,ఆగస్టు 30:** మాదకద్రవ్యాల నియంత్రణ, నేరాల కట్టడి, అసాంఘిక కార్యకలాపాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పెద్దాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండయ్యపేట, జగనన్న కాలనీల్లో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 5.30 నుంచి 8.30 గంటల వరకు ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా 25 ఇళ్లను తనిఖీ చేసి, 100 మంది ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సరైన పత్రాలు లేని ఏడు వాహనాలను గుర్తించి తదుపరి చర్యల నిమిత్తం సీజ్ చేశారు. కాలనీ ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సమాచారాన్ని 1972 నంబర్‌కు తెలియజేయాలని సూచించారు.ఈ ఆపరేషన్‌లో పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, సీసీఎస్ సీఐ అంకబాబు, పోలీసు సిబ్బంది, ఈగల్ టీమ్ సభ్యులు కలిపి 30 మంది పాల్గొన్నారు. నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజల భద్రత కోసం ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## కాకినాడ జిల్లాలో నీట్ పీజీ పరీక్షలకు పటిష్ట బందోబస్తు




**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 30:** జిల్లాలో నీట్ పీజీ పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.భద్రతా ఏర్పాట్లను జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డా. మహంతి కిషోర్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాలను సందర్శించి బందోబస్తును తనిఖీ చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా నిబంధనలు, పరీక్షార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పరీక్షా నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 30:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు పిలుపునిచ్చారు. లక్ష్మీ నారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాశాల సమీపంలోని రేచర్లపేట పబ్లిక్ పార్కులో 50 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పార్కును శుభ్రం చేశారు. అనంతరం మొక్కల చుట్టూ గుంతలు తవ్వి, వాటి సంరక్షణకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఆదివారం వంటి సెలవు రోజుల్లో కూడా కొంత సమయాన్ని సామాజిక సేవకు కేటాయించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని, స్వచ్ఛభారత్ నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు,డి. అశ్విని,ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను పెరిగినా.. పౌర సౌకర్యాలు కరువు




**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 30:** నగరంలో ఆస్తిపన్ను ఆదాయం భారీగా పెరిగినా పౌర సౌకర్యాల కల్పనలో మాత్రం పురోగతి కనిపించడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు విమర్శించారు. కొత్తపేట మార్కెట్ బ్రిడ్జి దిగువ మార్గంలో పదేళ్లుగా మురుగు ముంపు సమస్య కొనసాగుతోందని, వర్షం వస్తే ఆ ప్రాంతం మురుగు జలాల చెరువుగా మారుతోందని తెలిపారు. పదేళ్లలో ఎనిమిది మంది కమిషనర్లు మారినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.
బ్రిడ్జి దిగువన లోతుగా, తగిన వెడల్పుతో సెంటర్ డ్రైనేజీ నిర్మించి రేచర్లపేట రైల్వే గేటు వద్ద ఉన్న మేజర్ డ్రైనేజీకి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. 2022-23లో రూ.41.98 కోట్లుగా ఉన్న కార్పొరేషన్ ఆస్తిపన్ను ఆదాయం 2026-27లో రూ.76.30 కోట్లకు పెరిగినా పౌర సౌకర్యాలు మాత్రం మెరుగు పడలేదన్నారు. ఆస్తిపన్ను ఏటా 15 శాతం పెరగడం, భూమి విలువను రెండుసార్లు పెంచడంతో పన్నుల భారం సుమారు 135 శాతం పెరిగిందని పేర్కొన్నారు.నగరంలో సుమారు 40 శాతం వీధి కల్వర్టులు దిగబడి పోయాయని,వాటిని పునర్నిర్మించడంతో పాటు ప్రధాన డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని రమణరాజు కోరారు. ప్రజాప్రతినిధులు కొత్తపేట మార్కెట్ బ్రిడ్జి దిగువన సమావేశం నిర్వహిస్తే అక్కడి దుర్గంధం, మురుగు ముంపు దుస్థితి ప్రత్యక్షంగా తెలుస్తుందని అన్నారు.

# ఘనంగా డీపీఆర్వో పెద్దింటి రవి పదవీ విరమణ వీడ్కోలు సభ



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 30**: తూర్పుగోదావరి జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో)గా సేవలందించి ఆగస్టు 31న పదవీ విరమణ చేయనున్న పెద్దింటి రవికి ఆదివారం కాకినాడలోని హోటల్ బ్లూమ్‌లో ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు.సమాచార పౌర సంబంధాల శాఖ జోన్-2 జాయింట్ డైరెక్టర్ టి.తిమ్మప్ప,కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల డీఐపీఆర్వోలు బి.పద్మజ,లక్ష్మీనారాయణ,సీనియర్ పాత్రికేయులు టి.మధుసూదనరావు, విశ్రాంత డీడీ డి.నాగార్జున తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పాత్రికేయులు,సమాచార శాఖ అధికారులు,సిబ్బంది,విశ్రాంత ఉద్యోగులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్దింటి రవి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ తిమ్మప్ప మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో 39 సంవత్సరాల 6 నెలల పాటు వివిధ హోదాల్లో బాధ్యతాయుతంగా పనిచేసిన రవి సేవలను కొనియాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, మీడియా సమన్వయంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం అతిథులు రవి దంపతులను శాలువా,పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.తన ఉద్యోగ ప్రస్థానంలో సహకరించిన ఉన్నతాధికారులు,సహోద్యోగులు, మీడియా మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు పెద్దింటి రవి కృతజ్ఞతలు తెలిపారు. అందరితో ఏర్పడిన మధురానుబంధం చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

# దళితపేటలో దోమలు బెడద



**పెద్దాపురం మండల .. ఆర్ బి పట్నం.పెన్ పవర్. ఆగస్టు.30.** రాయభూపాలపట్నం దళిత పేటలో డ్రైనేజీలు వల్ల దోమలు బెడదతో తీవ్ర ఇబ్బంది పడుతున్న దళిత పేట కాలనీ వాసులు డ్రైనేజీలో చెత్త చెదారం ఎక్కువ అవ్వడం తో దోమల వల్ల ప్రజలే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు డ్రైనేజీలు వల్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు బెడద ఎక్కువ అవుతుందని కాలనీ వాసులు అంటున్నారు డ్రైనేజీ కాలములకు ఎప్పటికప్పుడు దోమల మందు కొట్టాలని బ్లీచింగ చల్లాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు

# తలుపులమ్మ సన్నిధిలో భక్తుల సందడి






**ఒక్కరోజే 10 వేల మందికి అమ్మవారి దర్శనం.. రూ.5.01 లక్షల ఆదాయం**

**పెన్ పవర్ ప్రతినిధి (లోవ) ఆగస్టు 30:** కాకినాడ జిల్లా తుని మండలం లోవలోని శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆదివారం వివిధ సేవలు, ప్రసాదాల విక్రయం ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.5,01,803 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు తెలిపారు. ఇందులో ప్రసాదాల విక్రయం ద్వారా రూ.1,38,615, పూజా టికెట్ల ద్వారా రూ.2,39,780, కేశఖండన టికెట్ల ద్వారా రూ.12,720, వాహన పూజలు, ఇతర సేవల టికెట్ల ద్వారా రూ.13,340, వసతి గదుల ద్వారా రూ.50,670, ఇతర విరాళాల ద్వారా రూ.37,192, వేద ఆశీర్వచనం ద్వారా రూ.9,486 ఆదాయం వచ్చినట్లు వివరించారు.

భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పి. భాస్కర సత్యనారాయణ పర్యవేక్షించినట్లు తెలిపారు.

## 36 నెలలుగా గౌరవ వేతనాలు లేవు

**నల్లబ్యాడ్జీలతో ఎంపీటీసీల నిరసన.. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్**



**పెన్ పవర్, ప్రతినిధి (ఐ.పోలవరం) ఆగస్టు 30:**
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలంలో ఎంపీటీసీ సభ్యుల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. తమకు 36 నెలలుగా గౌరవ వేతనాలు అందడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులు నల్లబ్యాడ్జీలు ధరించి సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మోర్త మిరియాంజ్యోతి మాట్లాడుతూ.. 2021లో ఎంపీటీసీ సభ్యులుగా ఎన్నికై, సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎంపీపీగా ఎన్నికైనట్లు తెలిపారు. 2023 సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు అందాయని, అనంతరం ఎన్నికల కోడ్ తదితర కారణాలతో వేతనాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 36 నెలలుగా గౌరవ వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంపీటీసీ సభ్యులను కూడా ప్రజాప్రతినిధులుగానే గుర్తించి, ఇతర ప్రజాప్రతినిధులతో సమానంగా గౌరవించాలని ఆమె కోరారు. తమకు రావాల్సిన బకాయి గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్కు విజ్ఞప్తి చేశారు.

స్థానిక సంస్థల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎంపీటీసీ సభ్యుల సమస్యను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న సభ్యులు కోరారు. బకాయి గౌరవ వేతనాలను వీలైనంత త్వరగా చెల్లించి, స్థానిక ప్రజాప్రతినిధులుగా తమను గౌరవించాలని వారు డిమాండ్ చేశారు.

## కల్వర్టులో పూడ్చండి ప్రమాదకరంగా మారిన కల్వర్టు






**సామర్లకోట. పెన్ పవర్.. ఆగష్టు. 30:** సామర్లకోట పితాపురం వెళ్ళే ప్రధాన రహదారికి సంబంధించి పెద్ద బజార్ సెంటర్ వద్ద కల్వర్టు ప్రమాదకరం ఉండడంతో పలు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని పలువురు వాపోతున్నారు.ఇటీవల కల్వర్టు వద్ద మున్సిపల్ పైప్ లైన్ పనులు చేపట్టడం కోసం ఇరువైపుల గోతులు తీసి పనులు నిర్వహించిన సమయంలో కల్వర్టు పై ఉన్న రోడ్డు కుంగిపోయిందని,ఆ సమయంలోనే పలు బారీ వాహనాలు ప్రయాణించడంతో మరింత ప్రమాదకరంగా మారిందని,రాత్రి వేళల్లో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవ్వడం జరుగుతుందని స్థానికులు పలువురు పేర్కొంటున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అంతర్వేది కరలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

**లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం.. గ్రామస్తులు సహకరించాలి: ఎమ్మెల్యే దేవ వరప్రసాద్**



**పెన్ పవర్ ప్రతినిధి (అంతర్వేది కర) ఆగస్టు 30:**
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది కర గ్రామపంచాయతీ పరిధిలో 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి ఆదివారం రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. సబ్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు ప్రస్తుతం ఉన్న లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రానున్న 25 నుంచి 30 సంవత్సరాల వరకు విద్యుత్ సరఫరాకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన రహదారిని కూడా తగిన విధంగా వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. సాంకేతికంగా సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంతర్వేది కర ప్రాంతం అనుకూలంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించినట్లు ఎమ్మెల్యే వివరించారు.

అంతర్వేది కర గ్రామంలో ప్రధాన సమస్యలుగా ఉన్న ముంపు, మంచినీరు, రహదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి చేపట్టే పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నిత్యావసర ధరలకు కళ్లెం వేయాలి

**ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం.. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి: దేవాదుల సూర్యనారాయణమూర్తి**




**పెన్ పవర్ ప్రతినిధి ,(అమలాపురం) ఆగస్టు 30:** రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలని రాష్ట్ర వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం అమలాపురంలో ఆయన మాట్లాడుతూ.. బియ్యం, పంచదార, పప్పు దినుసులు, వంట నూనె, ఉల్లిపాయలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక కారణాలు లేకపోయినా ప్రకృతి పరిస్థితులను సాకుగా చూపుతూ నిత్యావసర సరుకుల ధరలను పెంచుతున్నారని ఆయన ఆరోపించారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో కుటుంబాలను పోషించుకోవడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు.

కూటమి ప్రభుత్వం సామాన్యుల ఆదాయాన్ని పెంచడంలో విఫలమైందని, మరోవైపు అధిక ధరల కారణంగా బ్లాక్ మార్కెట్‌కు అవకాశం ఏర్పడుతోందని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, మార్కెట్‌పై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

రానున్న పండుగ సీజన్‌లో నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ధరల పెరుగుదల భారాన్ని పూర్తిగా సామాన్య ప్రజలపై పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యావసర సరుకుల ధరలపై ప్రత్యేక దృష్టి సారించి, ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని దేవాదుల సూర్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు.

## ప్రయాణికురాలి బంగారు ఆభరణాల బ్యాగ్ అప్పగింత



**నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్**

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 30:** ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన బంగారు ఆభరణాలున్న బ్యాగ్‌ను ఆర్టీసీ డ్రైవర్ భద్రంగా తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. విజయవాడ--కాకినాడ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఓ మహిళా ప్రయాణికురాలు కాకినాడ వైఎస్సార్ సర్కిల్ వద్ద దిగిన అనంతరం తన బ్యాగ్ బస్సులోనే మర్చిపోయిన విషయాన్ని గుర్తించారు.దీంతో వెంటనే కాకినాడ ఆర్టీసీ డిపోకు చేరుకుని సిబ్బందికి సమాచారం అందించారు. డిపో సిబ్బంది సంబంధిత బస్సును తనిఖీ చేయగా బ్యాగ్ లభించింది.అందులో సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు.అనంతరం బస్సు డ్రైవర్ బీఎస్ఎస్ వాసు,భద్రతా సిబ్బంది,విధుల్లో ఉన్న నియంత్రణాధికారి సమక్షంలో బ్యాగ్‌ను సంబంధిత మహిళా ప్రయాణికురాలికి భద్రంగా అప్పగించారు.విలువైన వస్తువులను జాగ్రత్తగా కాపాడి, ఎలాంటి స్వార్థం లేకుండా యజమానికి తిరిగి అప్పగించిన డ్రైవర్ బీఎస్ఎస్ వాసు నిజాయితీ, నిబద్ధతను డిపో మేనేజర్, సహాయ మేనేజర్ అభినందించారు. ప్రయాణికుల వస్తువుల భద్రత విషయంలో ఆర్టీసీ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న తీరుకు ఈ ఘటన నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## టీడీపీ కార్యకర్త సాయి గురుదత్త కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద భీమా



**అంబాజీపేట , పెన్ పవర్, ఆగష్టు 30:** మాచవరం మెట్లకాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అడబాల సాయి గురుదత్త ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు టిడిపి పార్టీ ప్రమాద భీమా పరిహారం మంజూరైంది.

ఈ భీమా క్లెయిమ్ మొత్తాన్ని నామిని అయిన అడబాల బాల ఖాతాలో జమ చేసినట్లు సంబంధిత పత్రాలను టీడీపీ కో-కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, శెట్టి బజ్జి కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు , గణపతి రాఘవులు, సీనియర్ నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడాల పణి, కార్యదర్శి రవణం రాము, జనసేన పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి సాయి కృష్ణ,

మైపాల్ తాతాజీ, కొర్లపాటి వెంకటేశ్వరరావు ,(ఢిల్లీ) గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్, తెలుగు యువత అధ్యక్షులు జోగి కృష్ణ చైతన్య, బూత్ కన్వీనర్ పులిదిండి శేఖర్, అడబాల సుబ్బరాజు, కొప్పునేటి ఈశ్వరరావు, యలమంచిలి బుచ్చిబాబు, యాగన రాము, దొమ్మేటి బాబూ ప్రసాదు ,ఎమ్ వి రమణ ,మానుపాటి గోవిశీదు ,కొప్పినీడి సాయి సూర్య, యర్రంశెట్టి నాగేంద్ర తదితరుల బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పార్టీకి, ప్రజలకు నిరంతరం సేవలు అందించిన సాయి గురుదత్త అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటని, కష్టకాలంలో బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఉన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 30:** జాతీయ సముద్రతీర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ వాకలపూడి బీచ్‌లో ఆదివారం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఈజ్ వెల్ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, ఉషోదయ పాఠశాల విద్యార్థులు, జెన్ గ్రీన్ విద్యార్థులు పాల్గొని బీచ్ పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆల్ ఈజ్ వెల్ వ్యవస్థాపకుడు కిషోర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 30న జాతీయ సముద్రతీర దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సముద్ర తీరాల అందాలను ఆస్వాదించడంతో పాటు వాటిని పరిశుభ్రంగా ఉంచడం, సముద్ర జీవుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తీర ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేయకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఆల్ ఈజ్ వెల్ సభ్యులు,దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా సముద్ర జీవుల మనుగడకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందన్నారు. తీరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సముద్ర జీవులను రక్షించవచ్చని పేర్కొన్నారు. బీచ్‌కు వెళ్లే సమయంలో వెంట తీసుకెళ్లిన బాటిళ్లు,కవర్లు తదితరాలను తిరిగి తీసుకువచ్చి డస్ట్‌బిన్‌లో వేయాలని సూచించారు.ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని, బీచ్ క్లీనింగ్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సముద్రతీర ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రజలు తమ వంతు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజకుమార్, కార్యదర్శి టి.వి.వి.ఎస్.ఎన్.రెడ్డి,డాక్టర్ రవివర్మ, విక్రమ్,రాజేంద్ర,శ్రీనివాసు, వెంకటనారాయణ,సీనియర్ సిటిజన్లు కరి నాగభూషణం,కృష్ణారావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.అలాగే సుమారు 30 మంది జెన్ గ్రీన్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని బీచ్ శుభ్రతకు తమ సేవలను అందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com